# నిజం వెనుక నీడలు

చివుకుల రామేశ్వర్



ఆనందరావు పేపర్లో పడ్డ 'ఇల్లు అద్దెకు' ప్రకటన చూడగానే ఎగిరి గంతేశాడు తను అనుకున్నది నెరవేరబోతున్నందుకు. అసలు విషయం ఏవిటంట, ఆనందరావుకు పెళ్ళయి సంవత్సరమయినా కాపురం పెట్టలేకపోయాడు. కారణం ఆ సిటీలో తనకు నచ్చిన ఇల్లు తను భరించగల అద్దెలో దొరకకపోవటమే! భార్యని కాపురానికి తీసుకెళ్లమని మామగారు మొదట్లో చెప్పలేక సతమతమయి చివరకు ఆనందరావుతోనే చెప్పేశాడు.


"అల్లుడుగారూ, అమ్మాయినెప్పుడు తీసుకెళతారూ" అని.

"హైదరాబాదు లాంటి మహానగరంలో ఇల్లు దొరకటం చాలా కష్టం మావగారూ, ఇదుగో వచ్చే నెల్లో తీసుకెళతా" అంటూ కాలం గడిపేసేవాడు. కానీ ఈ మధ్య ఆనందరావు మామ అతనివేపు అనుమానంగా చూస్తున్నాడు. ఆఖరుకు అత్తగారు కూడా "ఎప్పుడు వెళతావే?" అని తన భార్యను అడిగేసరికి ఆనందరావు రాత్రనక పగలనక 'ఇళ్ళవేట'లో పడ్డాడు.

అదీ, పేపర్లో వార్త చూసిన సంతోషం. అది ఏమిటంటే, తన ఆఫీసుకు దగ్గరలోనే ఇల్లు ఉందని, 'అద్దె విషయంలో పట్టింపు లేదని. అన్ని విషయాలు వచ్చి మాట్లాడుకోవచ్చు' అని ఉంది.

ఆఫీసులో పని ముగించుకుని అడ్రసు వెతుక్కుంటూ వెళ్లి ఆ ఇంటిని పట్టుకున్నాడు. అత్యాధునికంగా కట్టబడ్డ ఇల్లది. చుట్టూ పూలతోట ఎత్తయిన ప్రహరీగోడతో రెండు పోర్షన్లతో ఉందాయిల్లు. ఇంటిలో ఎవరూ ఉన్నట్లు అలికిడి లేదు. నిర్మానుష్యంగా ఉందేమిటబ్బా!. బహుశా ఇంటివారు లేరేమో అనుకుంటూ, గేటు ప్రక్కనే ఉన్న 'కాలింగ్‌బెల్' నొక్కాడు. కాలింగ్ బెల్ పక్కనే- "నారాయణరావు - రిటైర్డ్ స్టేషన్‌మాస్టర్" అని ఉంది.

ఇంతలో "ఎవరూ?" అంటూ ఓ అరవయి ఐదేళ్ల వయస్సు గల వ్యక్తి బయటకొచ్చాడు.



## నా తప్పే!

'అభయ్' సినిమా ఘోరంగా ఫెయిలయ్యింది. ఇందుకు నూటికి నూరు శాతం నా తప్పే అంటున్నాడు కమల్.

సినిమాని సినిమాలా చూడాలి! ఆ సినిమాలో వున్న సాంకేతిక విలువల్ని చూడాలి. మరో పదేళ్ళ తర్వాత చూడవల్సిన సినిమా ముందుగా చేయడం నా తప్పే! అంటూ లెంపలేసుకుంటున్నాడు కమల్.

(మరి ప్రొడ్యూసర్లేం చేయాలి?)

ఆరడుగుల ఎత్తు, ముగ్గుబుట్టలాంటి తెల్లని జుట్టూ, అతని జీవితానుభవానికి గుర్తులుగా సమాంతర రేఖల్లాంటి నుదిటిపై గీతలతో, తెల్లని మీసంతో మనిషిని చూస్తే మునుపటి కాలం ,నాటి స్కూల్ హెడ్‌మాస్టర్లా కనిపించాడు ఆనందరావుకు.

"నమస్కారం సార్ నా పేరు ఆనందరావు, ఇల్లు అద్దెకు ఉందంటేను" అన్నాడు అతివినయంగా.

"ఆ....ఆ.... అద్దెకు ఉంది" అన్నాడాయన ఆనందరావును పరిశీలనగా చూస్తూ.

"కొంచెం చూడనిస్తారా" ఆనందరావు అన్నాడు.

"మా ఇంటికేం నిక్షేపంగా ఉంటుంది. కాని, మిమ్మల్ని కొన్ని ప్రశ్నలడగాలి. లోపలకు రండి" అన్నాడాయన లోపలికి దారి తీస్తూ.

ఆనందరావు ఆయనతో లోపలికి వెళ్లగానే "కూర్చోండి" అన్నాడు నారాయణరావు కుర్చీ చూపిస్తూ.

ఆనందరావు కుర్చీలో కూర్చుని ఇల్లు తేరిపార చూశాడు. ఎదురుగా 'షిర్డీ సాయిబాబా' ఫోటో ఉంది. "బాబా' కు ఒకసారి మనసులో నమస్కరించి, పక్కనే మధ్య వయసులో ఉన్న దంపతుల ఫోటో, ఆ పక్కనే ముగ్గురు పిల్లలతో ఓ గ్రూప్ ఫోటో ఆ ప్రక్కనే ఓ సైడు ఎత్తుగా గోడకు తగిలించి ఉన్న ఓ స్త్రీ మూర్తి ఎన్‌లార్జ్‌డు ఫోటో ఉంది. వాటిని చూస్తున్న ఆనందరావుతో

"అది నా ఫ్యామిలి ఫోటో, ఆ పెద్ద ఫోటోలో ఉన్నది నా శ్రీమతి... ఈ ఇల్లు కట్టించిందావిడే... పాపం పిచ్చిది... చక్కగా కట్టించుకుంది... కట్టిన రెండు సంవత్సరాలకే చనిపోయింది" అంటూ దుఃఖం, నవ్వు మిళితమయిన గొంతుతో చెప్పి మరలా సంభాళించుకుని-

"చిన్న పోర్షనులో నేనుంటాను. మిగిలింది మీ కద్దెకిస్తున్నా. కానీ అద్దెకివ్వాలంటే నే చెప్పిన షరతులకు కట్టుబడి ఉంటే చేరచ్చు" అన్నాడు నారాయణరావు.

"చెప్పండి సార్" అన్నాడు ఆనందరావు. ముసలాయన ఎంత డిపాజిట్ కట్టమంటాడో ఊహిస్తూ.

"మీకు పెళ్ళయిందా?"

"అయింది సార్"

"ఎన్నాళ్ళయింది?"

"ఓ సంవత్సరం అయింది"

"పిల్లలు!?"

"ఇంకా లేరు సార్" అన్నాడు ఆనందరావు నవ్వుతూ.

"సరే, మీరు అద్దెగా నాకేమీ ఇవ్వక్కర్లేదు... కానీ నాకు నేనడిగినవిధంగా భోజనం, టిఫిన్ చేసి మీతోపాటు నాకూ పెట్టాలి" అన్నాడు నారాయణరావు ప్రశ్నార్థకంగా ఆనందరావును చూస్తూ.

అనుకోని వింతయిన ఆ 'షరతు'కు కన్‌ఫ్యూజయ్యాడు ఆనందరావు.

ఆనందరావుకు ఇంటి అద్దెముందు ముసలాడు తినే భోజనం ఎంత అనిపించి "దాందేముంది సార్ మీరు మా ఇంట్లో భోజనం, టిఫిన్ నిక్షేపంగా చేయవచ్చు".

"అలాకాదు. మొదట మీరు, మీ ఆవిడతో చర్చించి ఆవిడ అభిప్రాయం కూడా తీసుకొని రండి" అన్నాడు నారాయణరావు.

ఆనందరావుకు చేతికందిన స్వర్గంలాంటి ఆ ఇల్లు జారిపోతుందనిపించింది.

"మా ఆవిడ తప్పక ఒప్పుకుంటుంది సార్" అని ప్రాధేయపడ్డాడు.

"ఇదిగో, మీ పేరేవిటన్నారు! ఆ... ఆనందరావు కదూ. మీరు వెళ్ళి మీ ఆవిడతో కన్సల్ట్ చేసి తరువాత రండి" అంటూ వీధి గుమ్మం చూపించాడు కుర్చీలోంచి లేస్తూ.

"సార్ ఓ చిన్న రిక్వెస్టు. నేను రేపే మా ఊరెళ్ళి మా ఆవిడతో మాట్లాడి వస్తా. ఈలోగా మీరు ఇల్లు..."

"ఎవ్వరికీ ఇవ్వనయ్యా మొదటి కేండేటు ఫెయిల్ అయితేనే రెండో కేండేటుకు ఇంటర్వ్యూ" అన్నాడు నారాయణరావు తన తెల్లని మీసం సవరించుకుంటూ. "ఉద్దండపిండంలా ఉన్నాడే ఈ ముసలాడు" అనుకుని అయినా తన అవసరం కదా అనుకుని.

"సరే సార్" అని ఉసూరుమంటూ బస్టాండ్‌కు బయలుదేరాడు ఆనందరావ్.

* * *

"అదోయ్ సంగతి! ఇల్లు బ్రహ్మాండంగా ఉంది. చుట్టూ పూలతోట, ప్రతిగదికీ అటాచ్‌డు బాత్‌రూమ్ లెట్రిన్, కిచెన్‌లో సింకు, డ్రాయింగ్‌రూమ్‌లో సోఫా సెట్, ఓహ్... అన్నీ బ్రహ్మాండంగా ఉన్నాయి.

ఆ ఇంటి మొత్తానికి ఆ ముసలాయన ఒక్కడేనట. భార్య లేదట పాపం. అద్దెకు బదులు ఆయనకు మనతోబాటు భోజనం టిఫిన్ పెట్టాలిట" అంటూ "మీ ఆవిడ ఒప్పుకుంటుందో లేదో కనుక్కొని రా" అని చెప్పాడు. ఇల్లు కోసం నీవు ఆయనకూ..." అంటూ సణిగాడు.

## ఐస్ ఫ్రూట్ బేబీ

దియామీర్జా అంటే మగవాళ్ళెందుకో పడిచస్తుంటారు. ఏవిటో ఆ రహస్యం మరి! ఎంత ఆలోచించినా చిక్కు ముడిగానే మిగిలిపోతోంది అంటారు బాలీవుడ్ సినీ పండితులు. "నాకేం తెలీదు. నేనింకా ఐస్ ఫ్రూట్ బేబీనే" అంటోంది దియామీర్జా.

(అది చాలదూ?)



"మీతోపాటు ఆయనకూ వండిపెట్టమంటారు అంతేకదా! మీరు మా ఆవిడ ఒప్పుకుందని చెప్పి వచ్చి నన్ను తీసుకెళ్ళండి" అని అనగానే.

"అబ్బ! పద్మా డార్లింగ్ మనకిల్లు దొరికినట్లే" అంటూ భార్యను ఎత్తి సినిమాలోలా తిప్పుదామనుకుంటే ఎదురుగా ఆనందరావు మామా, అత్త వింతగా చూస్తూ నిలబడ్డారు.

"మనం రేపే బయలుదేరుదాం సామాన్లు సర్దు" అని చెప్పి మావ అత్తలకు వీడ్కోలిచ్చి మరీ బయలుదేరాడు.

* * *

నారాయణరావుకు ఆ దంపతులిద్దరినీ చూడగానే చాలా ముచ్చటేసింది.

తన అభీష్టం మేరకు ఒప్పుకుని వచ్చి తనింట్లో చేరటం తన అదృష్టం అనుకుని వారి వసతికి అన్ని రకాల సహాయాలు చేశాడు. అన్నీ సర్దుకుని సెటిలయ్యాక ఆనందరావు ఆఫీసుకు బయలుదేరి వెళ్లాడు.

"అమ్మాయ్ నీపేరేంటన్నావ్" అనడిగాడు నారాయణరావు భోంచేస్తున్న వాడల్లా తలపైకెత్తి.

"పద్మండీ" అన్నది పులుసు వడ్డిస్తూ.

"అమ్మాయ్ పద్మా ఈ పులుసులో మునక్కాడలు వేసి మరీ చేస్తుంది... చచ్చెక్కడుందో... కాంతం" నీవు చేసిన ఈ పులుసు తింటుంటే అచ్చం నా భార్య కాంతం చేసినట్లే ఉంది" అంటూ తలొంచుకున్నాడు.

"దాందేముందిలెండి, ఈసారి మునక్కాడలు వేసి పులుసు పెడతాలెండి" అన్నది పద్మ ఓదార్పుగా.

"ఆ.... ఈరోజు సాయంత్రం టిఫిన్ వద్దు గాని కరకరలాడే చేగోడీలు చేయమ్మా".

"అలాగేనండి" అని సమాధానం ఇచ్చింది పద్మ.

## అయిదేళ్ళాగండి!

"ఈమధ్య నేను ఏ ఫంక్షను కెళ్ళినా ఇదే మాట. పెళ్ళెప్పుడు చేసుకుంటావూ? ఎవర్నయినా ప్రేమిస్తున్నావా? అంటూ. ఈ రెండూ అంత సులువా? ప్రేమించడమంటే... అందరూ ప్రేమిస్తున్నాం అంటారు. ఎవర్ని ప్రేమించాలి? పెళ్ళంటూ అప్పుడే చేసుకోను. నా పెళ్ళి చూడాలని సరదాగా వుంటే అయిదేళ్ళాగండి" అంటోంది రీమాసేన్.

(ఈ అయిదేళ్ళలోపు ఏం చేద్దామనో?)

ఆనందరావు ఆఫీసుకు వెళ్ళేటపుడు అతనితో నారాయణరావు టిఫిన్ చేసేవాడు. మరలా మధ్యాహ్నం ఆఫీసునుండి ఇంటికి భోజనానికి వచ్చినపుడు టంచనుగా భోంచేసి వెళ్లేవాడు. పొద్దునే తనక్కావాల్సిన కూరలు గట్రా చెప్పి మరీ వెళ్లేవాడు. ఈ మధ్యలో తన గదిలో కూర్చుని ఏవో పుస్తకాలు అవీ చదువుకునేవాడు.

నారాయణరావు అడిగినట్లే అతనికి కావలసిన వంటలూ అవీ చేసి పెడుతూ అతని మన్నన పొందింది పద్మ.

కానీ ముసలాయన పరిస్థితి అర్థం కాలేదు. అదే విషయం ఆనందరావుతో అన్నది.

"ఇదుగో అతని వ్యక్తిగత విషయాలు, మనకెందుకూ" అంటూ "ఆయనకిద్దరు మొగపిల్లలు ఒక ఆడపిల్లట" అందరూ విదేశాల్లో ఉంటారట. వారంతా అక్కడికి రమ్మంటే ఈ ముసలాడు మాత్రం మొండికేసి రానని భీష్మించుక్కూర్చున్నాడు. అయినా మనకెందుకు చెప్పు. ఆయనక్కావలసింది వండిపెట్టు... మనకీ ఇంద్రభవనంలాంటి ఇల్లు, ఎంత పెట్టినా దొరుకుతుందా చెప్పు" అన్నాడు.

రోజులూ నెలలూ గడిచిపోతున్నాయి. ఓరోజు



మామూలుగా పొద్దున్నే టిఫిన్ సమయానికి వచ్చే నారాయణరావు రాలేదు. ఆనందరావు ఆయన్ని పిలుద్దామని వెళ్లాడు. తలుపులు వేసి ఉన్నాయి. బద్ధకంగా పడుకున్నాడేమో తరువాత పెడదాంలే అనుకుంది పద్మ. మధ్యాహ్నం భోజనం సమయానికి కూడా రాకపోతే కంగారుపడుతూ ఆనందరావుకు చెప్పింది.

"బాగుంటే వచ్చేవాడు ముసలాడు! ఓ పూట తినకపోతే ఫరవాలేదులే" అని ఆఫీసుకెళ్ళిపోయాడు ఆనందరావు.

పద్మకేం తోచలేదు.

ఈమధ్య పద్మకు నారాయణరావంటే పితృవాత్సల్యం కలుగుతోంది. అలానే ఆయన్ని చూసుకుంటున్నది. చూడటమే కాదు "బాబాయ్" అని వరస పెట్టి పిలుస్తోంది.

అన్నీ ఉన్న ఆయనకు ఈ వయసులో ఈ ఒంటరి జీవితానికి కారణమేమిటో పాపం!

పద్మ కంచంలో అన్నం పెట్టుకుంది గాని అన్నం తిన బుద్ధి పుట్టలేదు.


తన తండ్రి అలా ఉంటే తను ఊరుకుని ఉండేదా? అని చేయి కడుక్కుని నారాయణరావు ఉన్న పోర్షనులో తెరచివుంచిన కిటికీలోంచి లోపలికి చూసింది. నారాయణరావు ఒళ్ళు తెలీకుండా పడున్నాడు.

పద్మకు ఏం తోచలేదు.

సాయంత్రం ఆనందరావు ఆఫీసునుండి వచ్చే వరకు అలానే కలతగా గడిపింది.

"ముసలాయనెట్లా ఉన్నాడు" అనడిగాడు ఆనందరావు.

"ఒళ్ళు తెలియకుండా ఉన్నాడు. తలుపు తట్టి





పిలవండి."

గట్టిగా కేకేసిన ఆనందరావు కేకకు నారాయణరావు ముక్కుతూ వచ్చి తలుపు తెరిచాడు. ఆయన పరిస్థితిని చూసి ఆసుపత్రిలో చేర్పించాడు ఆనందరావు. అక్కడ ఆసుపత్రిలో పరీక్షలు చేసిన డాక్టర్లు "వైరల్ ఫీవర్" అడ్మిట్ చేయాలని చెప్పారు.

స్పృహ లేకుండా పడివున్న నారాయణరావుకు ఆనందరావు, పద్మ అహోరాత్రులు సేవ చేశారు. ఆనందరావుకు దారినపోయే శనేశ్వరం నెత్తిన వేసుకున్నట్లయింది. అద్దె కలిసి వస్తుందనుకుంటే ఈ ముసలాడి చావు నా చావుకొచ్చి పడిందే అనుకున్నాడు. అదేమాట బెడ్ పక్కన కూర్చున్న పద్మతో పైకే అనేశాడు.

"ఛ ఊర్కోండీ మీ నాన్నకుగాని అమ్మకుగాని ఇలా జరిగితే చూస్తూ ఊర్కుంటామా! పాపం ఈయన్ని ఇలా వదిలేస్తామా! మీరు హోటల్లో భోంచేసి ఆఫీసుకెళ్లండి" అన్నది కోపంగా ఆనందరావుతో

మగతనిద్రలో వారి సంభాషణ విన్న నారాయణ రావు మొహంలో ఓ చిరునవ్వు వెలిసింది.

## ఎస్. నేను పిచ్చిదాన్నే!

"అవును నేను పిచ్చిదాన్నే ఎవర్నీ సామాన్యం గా నమ్మను... నమ్మితే ప్రాణాలిస్తాను... నమ్మక ద్రోహం చేస్తే ప్రాణాలు తీస్తాను కూడా. ఈ మాటలు మీకు పిచ్చిగా అనిపిస్తే! ఎస్. నేను పిచ్చిదాన్నే! నా పిచ్చిలో నాకానందం వుంది మీకేం?" అంటోంది ప్రీతిజింతా.

ఓ వారం రోజులకు నారాయణరావు మామూలు మనిషయ్యాడు.

"అమ్మాయ్ పద్మా ఈరోజు పప్పుచారు, దొండకాయ వేపుడు, ధనియాల కారం చేయమ్మా" అని చెప్పి గదిలోకి వెళ్ళిపోయాడు నారాయణరావు.

ఆయన వెళ్ళిపోయిన వయిపు చూస్తూ ఆనందరావు "పద్మా ఇల్లు ఖాళీ చేయాలనుకుంటున్నానోయ్" అన్నాడు హఠాత్తుగా.

"ఏం? ఎందుకని?" అంది పద్మ.

"ఆ ఏముంది. మీ బాబాయ్ అదే ఈ ముసలాయనకు మళ్ళీ ఏవన్నా...."

అని ఆనందరావు మాట పూర్తికాక మునుపే పక్కగదిలో అతని మాటలు విన్న నారాయణరావు బయటకు వచ్చి

"ఖాళీ చేయాలంటే నీ ఇష్టం కాదోయ్ అది నా ఇష్టం! మీ ఆవిడకు బాబాయిగా చెబుతున్నా విను. అసలు నేను ఎందుకని ఈ ఇల్లు మీకిచ్చానో తెలుసా! అసలు విషయం చెబుతా విను" అంటూ ఆవేశంగా చెప్పసాగాడు నారాయణరావు. "నేను స్టేషను మాస్టరుగా ముప్పయి ఎనిమిదేళ్లు చిన్న చిన్న స్టేషన్లలో పనిచేశా. పిల్లల చదువులు పాడవుతాయని వాళ్లని అన్ని వసతులు గల ఊళ్లో ఉంచి. నేనే తిరిగేవాడిని. రాత్రనక పగలనకా పనిచేసి మొగపిల్లలిద్దరికీ పెద్ద చదువులు చెప్పించాను. వాళ్ళిద్దరూ అమెరికాలో బాగా డబ్బు సంపాదించాలని వెళ్లిపోయారు. ఒక్కగానొక్క ఆడపిల్లకు మంచి సంబంధమే చేశా! దురదృష్టవశాత్తు పెళ్లయిన సంవత్సరంలోనే డెలివరీలో చనిపోయింది. చెల్లెలు చనిపోయిన వార్త తెలిసిన దాని అన్నలు రాకపోగా ఓ 'కండోలెన్స్' మెసేజ్ ఇచ్చారు. రానూ పోనూ ఖర్చులు వేస్టుగా తోచినాయి వారికి. కూతురు మరణంతో నా శ్రీమతి సగం చచ్చిపోయింది. ఆరోగ్యం చెడిపోయినా తనే దగ్గరుండి ఈ ఇల్లు కట్టించింది. ఆమె ఆరోగ్యం బాగు చేయించాలని ఎంతో డబ్బు ఖర్చుపెట్టా. కానీ నా భార్య నా కూతుర్ని కలుసుకోవడానికి తను కూడా వెళ్ళిపోయింది. ఇంతజరిగినా నేను మొండివాడిని. జీవితానికి భయపడి పారిపోయే పిరికివాడిని కాదు. కొడుకులు చూడరని భయపడను. అందరం ఎప్పుడో ఒకప్పుడు పోవాల్సిందే! అందుకని నేను పేపర్లో ప్రకటించాను. "నా ఇల్లు అద్దె లేకుండా ఇద్దామని. ఓ ఎక్స్‌పెర్‌మెంటు చేశా. ఆ పరీక్షలో 'పద్మ' నెగ్గింది. మనం మొగవాళ్ళం. మనకు ఆపేక్షలున్నా అవి చూపాలంటే ఆడవారి సహకారంతోనే చేయగలం. పద్మ నా కన్న కూతురిలా నాకు సేవ చేసి ఆప్యాయతను ప్రేమను ఈ ముసలివాడిపై చూపించింది. అటువంటి 'పద్మ'ను నా వద్దనుండి ఎలా తీసుకెళతావయ్యా" అంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు నారాయణరావు.

ఆయన బాధని అర్థంచేసుకున్న ఆనందరావు "క్షమించ"మని అడగటానికి నారాయణరావు దగ్గరికి వెళ్లాడు.

